మెదక్ | సంగారెడ్డి | సిద్ధిపేట
వార్త

అందోలు సెంటిమెంటు రిపీట్

ఇక్కడ గెలిచిన పార్టీయే అధికారంలోకి

జోగిపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త: అందోలు నియోజవకవర్గం ఆవిర్భావం నుంచి ప్రధానంగా ఇక్కడ గెలుపొందిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి రావటం కొనసాగుతూ వస్తుంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డాకకూడా ఈ సెంటిమెంటు కొనసాగుతూ వస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటి దామోదర్ తండ్రి రాజనర్సింహ హయాం నుంచి ఇక్కడ గెలుపొందిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలో చేపట్టడం జరుగుతుంది. రాజనర్సింహ గెలిచినపుడు కాంగ్రెస్, మల్యాల రాజయ్య, బాబూమోహన్ గెలుపొందినపుడు తెలుగుదేశం, దామోదర్ రాజనర్సింహ గెలిచినపుడు కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక 2014లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బాబూమోహన్, 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ గెలుపొందగా రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారం చేపట్టగా ఈరోజు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ గెలుపొందగా రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు గెలుపొంది కాంగ్రెస్ అధికారం చేపట్టనుంది.

దర్గాను దర్శించుకున్న అందోల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే

మునిపల్లి, డిసెంబరు 3, ప్రభాతవార్త: అందోల్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌పై విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఉప ముఖ్యమంత్రి సి దామోదర్ రాజ నర్సింహా మండలంలోని తక్కడపల్లి గ్రామంలోని ఇస్తెలిఖాద్రి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన దామోదర్ రాజ నర్సింహాను కాంగ్రెస్ నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్కంఠకు తెర..

పలు నియోజకవర్గాల్లో హోరాహోరి పోటీ.. కాంగ్రెస్ మూడు, బీఆర్ఎస్ నాలుగు స్థానాల్లో గెలుపు..

కౌంటింగ్ ప్రక్రియ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు 2023 ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మూడురోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ఓట్లు లెక్కింపు హవేళి ఘనపూర్ వైపీఆర్ కళాశాలలో, సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, ఆందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ గీతం యూనివర్సిలో కొనసాగింది. ఉదయం 8 గంటలకు ఆయా జిల్లా ఎన్నికల అధికారులు కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించి, అనంతరం ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. ముందుగా నిర్దేశించిన రౌండ్‌ల ప్రకారం ఓట్ల లెక్కింపు పూర్తి చేశారు.

కాంగ్రెస్ మూడు, బిఆర్ఎస్ నాలుగు స్థానాల్లో గెలుపు...

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని ఏడు సెగ్మెంట్లలో అధికార బీఆర్ఎస్ పార్టీ నాలుగు స్థానాలను, కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. మెదక్ నియోజకవర్గంలో 1,84,920 ఓట్లు పోల్ కాగా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి (బీఆర్ఎస్)కి 76,969, మైనంపల్లి రోహిత్‌రావు (కాంగ్రెస్)కు 87,126, పంజా విజయ్ కుమార్ (భాజపా)కు 13,657 ఓట్లు రాగా 10,157 ఓట్ల మెజారిటీతో సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్ విజయం సాధించారు. అదివిధంగా సంగారెడ్డినియోజకవర్గంలో 1,96,922 ఓట్లు పోల్ కాగా సిట్టింగ్ సునీతాలక్ష్మారెడ్డి(బీఆర్ఎస్)కి 88,410, ఆవుల రాజిరెడ్డి(కాంగ్రెస్)కి 79,550, మురళీ యాదవ్‌కు(భాజపా)కు 22,865 ఓట్లురాగా 8,875 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిపై భారాస పార్టీ అభ్యర్థి సునితా లక్ష్మారెడ్డి విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డినియోజకవర్గంలో 1,84,979 ఓట్లు పోల్ కాగా చింతా ప్రభాకర్‌కు (బీఆర్ఎస్)కి 82,614, జగ్గారెడ్డి(కాంగ్రెస్)కు 73,317, పులిమామిడి రాజు(భాజపా)కు 20,509 ఓట్లు రాగా 9,297 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ విజయం సాధించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 2,67,511 ఓట్లు పోల్‌కాగా గూడెం మహిపాల్ రెడ్డి(బీఆర్ఎస్)కి 1,00,681, కాట శ్రీనివాస్‌గౌడ్ (కాంగ్రెస్)కు 94,369, నీలం మధుముదిరాజ్ (బీఎస్పీ)కు 45,405, నందీశ్వర్‌గౌడ్ (బీజేపీ)కు 19,186 ఓట్లు రాగా 7,312 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్‌పై సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి విజయం సాధించారు. నారాయణ ఖేడ్‌నియోజకవర్గంలో 1,94,472 ఓట్లు పోల్ కాగా భూపాల్‌రెడ్డి (బీఆర్ఎస్)కి 84,515, సంజీవరెడ్డికి (కాంగ్రెస్) 90,281, సంగప్ప (భాజపా)కు 7,694 ఓట్లు రాగా 5,766 ఓట్ల మెజారిటీతో సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూపాల్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి విజయం సాధించారు. అదేవిధంగా ఆందోల్ నియోజకవర్గంలో 2,13,344 ఓట్లు పోల్ కాగా చంటి క్రాంతి కిరణ్ (బీఆర్ఎస్)కి 85,677, దామోదర రాజనర్సింహకు (కాంగ్రెస్)కు 1,13,104, బాబుమోహన్‌కు (భాజపా)కు 5,462 ఓట్లు రాగా 28,132 ఓట్ల మెజారిటీతో సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యరి కాంత్రి కిరణ్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామోదర రాజనర్సింహ విజయం సాధించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 2,07,750 ఓట్లు పోల్ కాగా కోనేటిటి మాణిక్‌రావుకు (బీఆర్ఎస్)కి 96,900, డాక్టర్ చంద్రశేఖర్‌కు (కాంగ్రెస్)కు 83,620, రాంచందర్ రాజనరసింహ (భాజపా)కు 13,454, జంగం గోపి (బీఎస్పీ) 5,214 ఓట్లు రాగా 13,317 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్‌పై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాణిక్‌రావు విజయం సాధించారు.

కాంగ్రెస్ పార్టీలో అంబరాన్నంటిన సంబరాలు...

రాష్ట్రమంతా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న తరుణంలో ఇప్పటి వరకు ఒక స్థానానికి మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలపై విజయం సాధించడంతో పాటు రాష్ట్రంలోనూ అధికారంలోకి రానున్న తరుణంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. మెదక్‌లో 29 ఏళ్ల వయస్సులోనే సిట్టింగ్ ఎమ్మెల్యేపై మొదటిసారి పోటీ చేసి మైనంపల్లి రోహిత్‌రావు గెలుపొందడంతో పట్టణంలో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ సిట్టింగ్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌పై విజయం సాధించడంతో వారి ఆనందోత్సాహాలకు ఆకాశమే హద్దుగా మారింది. నారాయణ ఖేడ్‌లోనూ సిట్టింగ్ ఎమ్మెల్యేపై సంజీవరెడ్డి భారీ ఆధిక్యతతో గెలుపొందడంతో వారి శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో తమ నియోజకవర్గాలను మరింతగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డిలో బిఆర్ఎస్ విజయం

సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 3, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డిపై విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి చేతిలో ఓడిన చింత ప్రభాకర్ 2023 ఎన్నికల్లో తూర్పు జయప్రకాశ్‌రెడ్డిని ఓడించారు. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ మెజార్టీ సాధిస్తూ వచ్చారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పులిమామిడి రాజు 20వేల పై చిలుకు ఓట్లు పొందారు. బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు 82వేల 614 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డికి 73వేల 317వందల ఓట్లు వచ్చాయి.

జహీరాబాద్ ఎమ్మెల్యేగా మాణిక్‌రావు విజయం

ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు ధృవీకరణపత్రం అందుకుంటున్న మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానంనుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌పై 13,310 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నియోజకవర్గంలో 2 లక్షల 7వేల 748 ఓట్లు పోలవగా బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావుకు 96వేల 930 ఓట్లు పోలవగా కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్‌కు 83వేల 620 ఓట్లు దక్కాయి. బిజెపి అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహకు 13వేల 454 ఓట్లు వచ్చాయి. 18 రౌండ్‌లలో ప్రతిరౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మెజార్టీ పొందుతూ వచ్చారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్ మొగుడంపల్లి మండలాలు ఉండగా బిఆర్ఎస్ అభ్యర్థికి జహీరాబాద్ పట్టణంతో పాటు మొగుడంపల్లి, న్యాల్‌కల్ మండలాల్లో మెజార్టీ రాగా ఝరాసంగం మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌కు మెజార్టీ వచ్చింది. అయితే ఎమ్మెల్యేగా విజయం సాదించిన కొనింటి మాణిక్‌రావుకు స్వంత మండలం, స్వంత గ్రామమైన ఝరాసంగంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌కు స్వల్ప మెజార్టీ దక్కడం విశేషం.

సెంటిమెంట్‌కు బ్రేక్ : పొన్నం

ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : రాష్ట్రంలో సెంటిమెంట్ ప్రభుత్వానికి బ్రేకప్ చెప్పి ప్రజలు అభివృద్ధి ప్రభుత్వానికి పట్టం కట్టారని హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం అయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. 10 ఏళ్ల నిర్లక్ష్య అహం పూరిత పరిపాలన కొనసాగిందన్నారు. ఐదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల ఇచ్చినందుకుగానూ కాంగ్రెస్ అధిష్టానికి ప్రియాంకగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. పాడి రైతులకు వ్యవసాయ రంగానికి భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం కనుమరుగైందని పత్రిక రంగానికి స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంటామన్నారు. గెలుపునకు సహకరించిన సిపిఐ, ఇతర వర్గాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు మంద పవన్, దరిపల్లి చంద్రం, గంప మహేందర్‌రావు, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీ, ఎం.డి.ఇమామ్(అత్తు) ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సిఎం కెసిఆర్‌దే పైచేయి

హోరాహోరీ పోరులో ప్రతాపం చూపని ఈటెల రాజేందర్

సిద్ధిపేటట, ప్రభాతవార్త ప్రతినిధి

గజ్వేల్ నియోజకవర్గంలో హోరాహోరీ పోరులో కేసీఆర్‌దే పై చేయిగా నిలిచింది. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సాధారణ ఎన్నికల్లో తన ప్రతాపాన్ని చూపిస్తాడని రాజకీయ విశ్లేషకులు భావించినప్పటికీ అలా జరగలేదు. కేసీఆర్ మూడవ సారి గజ్వేల్ నుంచి బరిలోకి దిగి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌పై 45 వేల 174 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నియోజకవర్గంలో 2,74,654 మంది ఓటర్లు వుండగా 2,31,086 ఓటు హక్కు వినియో గించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ లక్షా 11 వేల 244 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి రాజేందర్‌కు 65961 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 32 వేల 322 ఓట్లు రాగా మిగితా ఓట్లను స్వతంత్రులు పంచుకున్నారు. కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారసభలలో పాల్గొనడంతో తన గెలుపు బాధ్యతను మంత్రి హరీష్‌రావుకు అప్పగించారు. సీఎం గెలుపు బాధ్యతను తన భుజాన వేసుకున్న మంత్రి హరీష్‌రావు నియోజకవర్గంలోని గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేవ్‌పూర్, మర్కుక్, తూప్రాన్, కొండపాక మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచార సభలు నిర్వహించారు. తన స్వంత నియోజకవర్గమైన సిద్దిపేట లో కంటే గజ్వేల్ నియోజకవర్గంలో విస్తృతంగా మంత్రి హరీష్‌రావు పర్యటించి కేసీఆర్‌కు విజయం సాధించడానికి దోహదపడ్డారు. ప్రస్తుతం జరిగిన సాధారణ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన ఈటెల రాజేందర్, కేసీఆర్‌కు ధీటుగా ప్రచారాన్ని నిర్వహించినా ఎన్నికల పోరులో కేసీఆర్ చేతిలో ఓటమి తప్పలేదు.

అందోలులో దామోదర్ రాజనర్సింహ ఘనవిజయం

జోగిపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త: అందోలు నియోజకవర్గం హస్తగతమైంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ పోస్టల్ బ్యాలట్స్‌తో కలిపి 28,193 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌పై విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహకు 1,13,104 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్‌కు 85,677ఓట్లు వచ్చాయి. ఈసారి ఎన్నికల్లో అందోలు నియోజకవర్గం నుంచి మొత్తం 18మంది బరిలో ఉండగా ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే సాగింది. బిజెపి నుంచి మాజీ మంత్రి బాబూమోహన్ బరిలో నిలిచినప్పటికీ క్యాడర్ లేకపోవటంతో ఆయన ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయారు. అయితే బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ కూడా గట్టి పోటీని ఇవ్వలేకపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ ఈ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో వ్యవహరించి విజయం కైవసం చేసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రధాన పోటీ బిఆర్ఎస్‌తోనే జరిగినప్పటికీ ప్రతీ రౌండ్లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ ఆధిక్యం ప్రదర్శించారు. 18 రౌండ్లలో ఏ ఒక్క రౌండ్లో కూడా బిఆర్ఎస్ ఆధిక్యం ప్రదర్శించలేదు. దామోదర్ రాజనర్సింహ ఇప్పటికి అందోలు నుంచి నాలుగోసారి విజయం సాధించారు. 1989లో అందోలులో అరంగేట్రం చేసిన దామోదర్ రాజనర్సింహ ఆసారి విజయం సాధించగా అప్పట్లో ఆయనకు ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మెన్‌గా పనిచేశారు. అనంతం ఓటమిపాలైనప్పటికీ 2004,2009 ఎన్నికల్లో విజయం సాధించి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ ప్రత్యేకర్ష్టాం ఏర్పడ్డాక 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బబూమోహన్ చేతిలో, 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఈ పరిస్థితుల్లో ఈ విడత ఎన్నికల్లో పక్కా వ్యూహంతో ముందుకుసాగి భారీ మెజార్టీతో విజయం సాధించారు.

తండ్రి విజయంలో తనయ త్రిష కీలక పాత్ర

అందోలు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ విజయం సాధించగా, ఆయన విజయంలో కుమార్తె త్రిష పోషించిన భూమిక కూడా చాలా కీలకమని చెప్పవచ్చు. బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను మూడు నెలల ముందుగానే ప్రకటించగా, వారు చాలా ముందుగానే నియోజకవర్గంలో ప్రచారం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో దామోదర్ రాజనర్సింహా త్రిష తండ్రికి మద్దతుగా రెండు నెలల ముందునుంచే గ్రామాలను చుట్టేశారు.

ఆర్వోనుంచి గెలుపొందినట్లు ధృవీకరణ పత్రం తీసుకుంటున్న రాజనర్సింహా

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో ఆమె పర్యటించి కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పునరుత్తేజం తీసుకువచ్చారు. గడపగడపకు త్రిషమ్మ పేరుతో ఆమె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. అంతేకాకుండా నామినేషన్ల విరమణ అనంతరం నిరుద్యోగ యువగర్జన పేరుతో జోగిపేటలో నిర్వహించిన బహిరంగసభను పూర్తిగా ఆమె పర్యవేక్షణలో విజయవంతం చేశారు. అలాగే ప్రచారం గడువు ముగిసే వరకు గ్రామాల్లో పర్యటించి తండ్రి విజయంలో కీలకపాత్ర పోషించారు.

ఝరాసంగంలో కాంగ్రెస్ సంబరాలు

ఝరాసంగం, నవంబరు 3, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం పట్ల మండల కేంద్రమైన ఝరాసంగంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నంగన్న ముదిరాజ్, రుద్రయ్యస్వామి, రాజేందర్‌సింగ్, ఆశపాలి, రమేష్, ల్యాకాయ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేట జిల్లాలో గుబాళించిన గులాబీ

మూడు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకే పట్టాభిషేకం కట్టిన ప్రజలు... హుస్నాబాద్‌ను కైవసం చేసుకున్న కాంగ్రెస్

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట జిల్లాలో గులాబీ గుబాళించింది.గత నెల 30న జరిగిన పోలింగ్ కౌంటింగ్ అదివారం నిర్వహించారు. కౌంటింగ్‌లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలుగానూ మూడు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు. సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో అదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ రాత్రి వరకు పూర్తి చేశారు. జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ నియోజకవర్గాలకు వేర్వేరుగా కౌంటింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేసి ఓట్లను లెక్కించారు. జిల్లాలో మొత్తం 1151 పోలింగ్ కేంద్రాలకు గానూ ప్రత్యేకంగా 14 టేబుళ్లు ఏర్పాటు చేసి 19 నుంచి 23 రౌండ్లలో లెక్కింపు పూర్తిచేశారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలోని బిఆర్ఎస్ అభ్యర్థులు తన్నీరు హరీష్‌రావు, కెసిఆర్, ప్రభాకర్‌రెడ్డిలు తొలి నుంచి చివరి రౌండు వరకు ప్రతి రౌండులో ఆధిక్యత కొనసాగిస్తూ వచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బిఆర్ఎస్ ప్రతి కేంద్రంలోనూ భారీ మెజార్టీని సాధిస్తూ వచ్చింది. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో భారీ ఆధిక్యతను పొందడం ద్వారా బిఆర్ఎస్ అభ్యర్థులు తమ పట్టుకు తిరుగు లేదని నిరూపించుకున్నారు.సిద్దిపేటలో 2,33,733 మంది ఓటర్లు వుండగా 1,78,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావుకు 1,04, 109 ఓట్లు సాధించగా బీజేపీ అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి 22332, కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణకి 22489 ఓట్లు వచ్చాయి.

మిగతా ఓట్లను ఇతర పార్టీలతో పాటు స్వతంత్రులు పంచుకున్నారు. హరీష్‌రావు ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి 81 వేల 320 మెజార్టీతో ఘన విజయం సాధించారు. గజ్వేల్‌లో 2,74,654 ఓట్లు వుండగా 2,31,086 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు, కేసీఆర్‌కు లక్షా 11 వేల 244 ఓట్లు రాగా సమీప బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు 65,961 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 32,322 ఓట్లు రాగా మిగితా ఓట్లను స్వతంత్ర అభ్యర్థులు పంచుకున్నారు. దుబ్బాకలో 1,98,100 మంది ఓటర్లు వుండగా 1,73366 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి 97,451 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుకు 43,744 ఓట్లు రాగా అతనిపై పై 53,707 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

హుస్నాబాద్‌లో 2,42,177 ఓటర్లు వుండగా 2,04,999 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్‌అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 99769 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్‌కు 81,291 ఓట్ల వచ్చాయి. సతీష్‌కుమార్‌పై పొన్నం ప్రభాకర్ 18,472 ఓట్లతో గెలుపొందారు. జిల్లాలో మొత్తం మీద 4 నియోజకవర్గాలకు గానూ తిరిగి మూడు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థులే తిరుగులేని మెజార్టీతో విజయం సాధించడంతో గులాబీ మరో మారు గుబాళించింది.

హరీష్‌రావు ఎన్నిక పత్రాన్ని బిఆర్ఎస్ ఎన్నికల ఏజెంట్‌కు అందిస్తున్న రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు

సిద్ధిపేటలో హరీష్‌రావు గెలుపు

గెలుపు పత్రాన్ని ఎన్నికల ఏజెంటుకు అందించిన అర్వో

సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావు 1,05,514 ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణపై 82,308 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన తన్నీరు హరీష్‌రావు గెలుపు పత్రాన్ని బిఆర్ఎస్ ఎన్నికల ఏజెంట్ మోహన్‌లాల్‌కు రిటర్నింగ్ అధికారి రమేష్‌బాబు అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మరో మారు ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి హరీష్

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

2004 అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో మొదటిసారిగా యువజన సర్వీసులశాఖ మంత్రి హోదాలో తన్నీరు హరీష్‌రావు టిఆర్ఎస్ నుంచి బరిలోకి దిగిన నాటి నుంచి నేటీ వరకు జరిగిన ఆరు ఎన్నికల బరిలో నిలిచి తిరుగు లేని విజయం సాధిస్తూ వస్తున్నారు. నాటి నుంచి నేటీ వరకు మెజార్టీని స్వంతం చేసుకుంటూ వస్తున్నారు. 2018 ముందస్తు ఎన్నికల్లో హరీష్‌రావు ప్రత్యర్థుల డిపాజిట్లు తిరిగి గల్లంతు చేసి 1,18,669 మెజార్టీని సాధించి రికార్డు బద్దలు కొట్టారు. యావత్ దేశం, రాష్ట్రంలోనే ఎవరు సాధించనివిజయాన్ని సాధించి 1,18,669 మెజార్టీని తన స్వంతం చేసుకున్నారు. ఆరు సార్లు బరిలోకి దిగి డబుల్ హ్యాట్రిక్ సాధించారు. ఏడో సారి సాధారణ ఎన్నికల్లో బరిలోకి దిగిన హరీష్‌రావు లక్ష 50 వేల మెజార్టీయే లక్ష్యంగా పెట్టుకొగా 81 వేల 620 మెజార్టీని సాధించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అనుకున్నదాని కంటే తక్కువ మెజార్టీ సాధించారు. 2018 ముందస్తు ఎన్నికల్లో హరీష్ రావుకు 1,31,292 ఓట్లు వేసి లక్ష 18 వేల 699 మెజార్టీ అందించారు. గత ముందస్తు ఎన్నికల్లో హరీష్‌రావు యావత్ దేశం గర్వించేలా లక్ష 18 వేల 699 మెజార్టీ సాధించి రికార్డు బద్దలు కొట్టారు. ఈ సారి జరిగిన సాధారణ ఎన్నికల్లో హరీష్‌రావు 1,04,109 ఓట్లువేసి 81,620 మెజార్టీ అందించారు.దీంతో మరోసారి ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు అయ్యాయి. కాగా గతంలో కంటే హరీష్‌రావు మెజార్టీ సుమారు 36వేలకు పైగా తగ్గింది.

దుబ్బాక గడ్డపై కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎమ

ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా..

సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్

కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజల తీర్పుకు తాను స్వాగతిస్తున్నామన్నారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి ప్రజల మధ్య ఎల్లప్పుడు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలుకు చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తామన్నారు.

ప్రజా తీర్పును అంఫీకరిస్తున్నా..

కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి శ్రీగణేష్

కంటోన్మెంట్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలో తన గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు, నాయకులు సహాయ సహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిజెపి అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఎన్నికల్లో ఓటర్ల తీర్పును తాను అంఫీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో తాను పరాజయం అయినప్పటికి కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

కెసిఆర్ అహం, పోగరుతోనే ఓటమి

జి.కరుణాకర్‌రెడ్డి ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త:బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ బలుపు, అహం, పోగరు వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు పదవి చేపట్టిన కెసిఆర్ ప్రజలను, నాయకులను పూర్తిగా విస్మరించి నియంతలా వ్యవహరించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఏలాంటి హామీలు ఇవ్వకపోయినా అధికారంలోకి వచ్చే పరిస్థితి కల్పించారని ఆయన తెలిపారు. కెసిఆర్ బాటలోనే ప్రజలకు, నాయకులకు అందుబాటులో లేకుండా సామాజిక న్యాయం మీద ఆధారపడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరిని మార్చుకుని వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక శాతం రెడ్డు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. రెడ్ల నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించారనే దానికి ఇదే నిదర్శనమన్నారు.

వీరవల్లి శంకర్ ఘన విజయం పట్ల హర్షం

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరవల్లి శంకర్ ఘన విజయం సాధించడం పట్ల తెలంగాణ రజకాభివృద్ధి సంస్థ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సీమల శంకర్, జంటనగరాల రజక సంఘం నాయకులు నర్సింహ్మా, హరినాథ్, నర్సింగ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక కులాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఎంబిసి కులాలకు చెందిన వీరవల్లి శంకర్‌కు షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చి గెలిపించినందుకు ఎఐసిసి నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎస్‌పిఐ

గన్‌పార్కులో విజయోత్సవాలు నిర్వహిస్తున్న ఎస్‌పిఐ కార్యకర్తలు

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభావార్త: తెలంగాణ రాష్ట్ర శాసన సభ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, విజయం సాధించిన అభ్యర్థులకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం గన్‌పార్కులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎస్‌పిఐ ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ పార్టీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ప్రకటించిదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,డిసెంబరు 3 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆదివారం ఘాన్సీబజార్‌కు చెందిన టిపిసిసి కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం గాంధీభవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు నాయకులు పాల్గొన్నారు.కాగా చార్మినార్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి టపాకాయలు పేల్చారు.

గోషామహల్‌లో తారుమారైన బిఆర్ఎస్ అంచనాలు

గోషామహల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి నందకిషోర్‌వ్యాస్ నాయకులు, కార్యకర్తల అంచనాలు తారుమారు అయ్యాయి. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో52 శాతంపోలింగ్ జరుగగా,2018 జరిగిన ఎన్నికల పోలింగ్ మాత్రం దాదాపు 60 శాతం పోలింగ్ జరిగింది.2023 నవంబర్ 30 జరిగిన ఎన్నికల్లో అధిక శాతం గెలుపుపైధీమా వ్యక్తంచేసిన నందకిషోర్‌వ్యాస్‌కు నిరాశ ఎదురైంది. బిజెపి అభ్యర్థిగా 2014, 2018,2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా రాజాసింగ్ లోధా హ్యాట్రిక్ విజయం సాధించారు.ఓటింగ్‌పై లెక్కలు,కూడికలు,తీసేవేతలతో బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గంలోని నంద్‌కిషోర్‌వ్యాస్ ఓటమికి షాక్ గురయ్యారు.గెలుపు నల్లేరుపై నడక అనే విధంగా విజయం సాధిస్తానని అనుకున్నారు.కాని అందుకు విరుద్ధంగా ఫలితం రావడంతో మల్లగుల్లాలు పడుతున్నాడు. బిఆర్ఎస్‌కు దత్తాత్రేయనగర్,జాంబాగ్ డివిజన్ల నుంచి బిఆర్ఎస్ అభ్యర్థికి అధిక్యత రాగా,మిగతా మంగళ్‌హాట్,గోషామహల్, బేగంబజార్, గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిజెపికి 17 రౌండ్లల్లో 14 రౌండ్‌లల్లో అధిక్యత ప్రదర్శించి విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు.కేవలం 6వేలపైచిలుకు ఓట్లు సాధించి డిపాజిట్ కోల్పోయింది.మంగళ్‌హాట్,బేగంబజార్,గోషామహల్,గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో బిఆర్ఎస్ ఆశించిన విధంగా ఓట్లు సాధించలేదు.అందుకు సాధించిన ఓట్లే నిదర్శమని తెలుస్తుంది.ఓటింగ్ సరళిని బట్టితెలుస్తుంది. బేగంబజార్ డివిజన్‌లోని ఇందిరానగర్,మ్యాజిరియాక్యాంపు బస్తీలలో మైనార్టీలు అధికంగా ఉన్నారు.ఇక్కడ కాంగ్రెస్, టిఆర్ఎస్‌కు చెరి సగం ఓట్లు పోలైనట్లు తెలుస్తుంది.గోషామహల్ డివిజన్‌లో రజాక్ పురా, దత్తాత్రేయనగర్,జాంబాగ్, బోగ్గులకుంట, చుడీబజార్, బస్తీలలో కూడా మైనార్టీలు బిఆర్ఎస్‌కు ఓట్లువేసినట్లు తెలిసింది.ఇందిరానగర్, దేవినగర్,అంబేద్కర్‌నగర్, మొగరంబస్తీ,అశోక్‌బజార్,గౌలివాడ బస్తీలలో బిజెపికి అధికంగా ఓట్లుపోలైనట్లు కనిపిస్తుంది.

అత్యధికంగా దళితులు ఉండటం మూలంగా రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు నివ్వడంతో ఏక పక్షంగా బిజెపికి ఓటు వేసినట్లు చెబుతున్నారు.బిజెపికి యువత ఆకర్షితుల య్యా రు. ఫించన్లు, ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పొందిన లబ్ధిదారులు బిఆర్ఎస్‌కు ఓటువేసినట్లు చెబుతున్నారు. బిఆర్ ఎస్‌కు అంతర్గత విభేదాలతోపాటు ఓట్లు గల్లంతుకూడా నష్టం కలిగించాయి. బిజెపికి వ్యాపారులు,మార్వాడి కులస్తులు బిఆర్ ఎస్‌కు ఓటువేసినట్లు ప్రచారం జరుగుతుంది. అపార్ట్‌మెంట్‌లో ఉన్నవారంత బిఆర్ఎస్ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తుంది. గోషామహల్ నియోజకవర్గంలో ముచ్చట మూడవసారి బిజెపి అభ్యర్థి రాజాసింగ్ విజయం సాధించారు.

కార్వాన్‌లో మజ్లిస్ విజయకేతనం.. హ్యాట్రిక్ సాధించిన కౌసర్

- మజ్లిస్‌కు 41,986 మెజార్టీ

- రెండవ స్థానానికి పరిమితమైన బిజెపి

నియామక పత్రాన్ని అందుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

మెహిదీపట్నం, డిసెంబర్ 3, ప్రభాతవార్త : కార్వాన్ సెగ్మెంట్‌లో మజ్లిస్ విజయకేతనం ఎగురవేసింది. ఎమ్మెల్యేగా కౌసర్ మోహియుద్దీన్ హ్యాట్రిక్ సాధించడంతో ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎంఐఎం, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన పార్టీలకు చెందిన నలుగురు అభ్యర్థులు పోటీపడగా స్థానాలను మాత్రం పదిలంగానే కొనసాగించి ఓటు బ్యాంకును మాత్రం పెంచుకున్నారు. ఎంఐఎం అభ్యర్థి గెలుపును సాధించినా..గతంలో కంటే తక్కువ మెజార్టీకే పరిమితమైనారు. ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్‌కు 83,388 ఓట్లు రాగా, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌కు 41,402 ఓట్లు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణకు 29,194 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్‌కు 18,160 ఓట్లు వచ్చాయి. ఎంఐఎం అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ 41,986 ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్‌పై విజయ కేతనం ఎగురవేశారు.

కార్వాన్ ప్రజలకు రుణపడి ఉంటా - ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్.

కార్వాన్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కౌసర్ మోహిుద్దీన్ తెలిపారు. ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే తనను హ్యాట్రిక్ దిశగా నడిపించాయన్నారు. మజ్లిస్ పార్టీ వెంటే కార్వాన్ ప్రజలు ఉన్నారని, వారి అభివృద్ధే ప్రధాన లక్ష్యమన్నారు. కుల,మతాలకు అతీతంగా రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. తనకు మూడవ సారి అవకాశం కల్పించిన మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, ఎన్నికల్లో తన గెలుపుకోసం కృషి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముషీరాబాద్‌లో మరోసారి ముఠా విజయం

ఫలించని మోదీ, రాహుల్ రోడ్‌షోలు

ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి

అంజన్‌కుమార్‌యాదవ్, బిజేపీ అభ్యర్థి పూసరాజు

అభివాదం చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో మరోసారి ముఠా గోపాల్ విజయం సాధించారు. ముందు నుండి ఎంతో ఉత్కంఠ రేకెత్తించిన ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ అభ్యర్థి పూసరాజులు ఓటమి చవిమూశారు. ఎలాగైనా మాదే విజయం అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేసిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులలో చివరకు విజయం బీఆర్ఎస్‌నే వరించింది. ఎలాగైనా ముషీరాబాద్‌లో గెలిచి తీరాలనే పట్టుదలతో జాతీయ పార్టీల అధినాయకులు సైతం ఇక్కడ రోడ్‌షో నిర్వహించి, ప్రజల మన్ననా పొందాలని ప్రయత్నాలు చేసినప్పటికీ అవి విఫలమ య్యాయి. దేశ ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం ఈ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించిన విషయం తెలిసినదే. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు ప్రజలు మాత్రం ముఠా గోపాల్‌నే గెలిపించారు.

పెరిగిన మెజారిటీ: గత ఎన్నికలతో పోల్చి చూస్తే ఈసారి ముషీరాబాద్ లోని ప్రధాన పార్టీలకు మెజారిటీ పెరిగింది. 2018 ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ 72,997 ఓట్లు సాధించగా ఈసారి 75,207 ఓట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ 36,087 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలవగా, ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ 37,410 ఓట్లు సాధించి రెండవ స్థానాన్ని నిలబెట్టారు. గత ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ కే.లక్ష్మణ్ 30.813 ఓట్లు సాధించి, మూడవస్థానానికి పరిమితమవ్వగా ఈసారి కూడా బీజేపీ అభ్యర్థి పూసరాజు 35,443 ఓట్లు సాధించి, మూడవ స్థానానికే పరిమితం అయ్యారు.

ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ విజయం

వరుసగా రెండోసారి.. మొత్తం ఆరోసారి.. రికార్డు సృష్టించిన దానం

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దానం నాగేందర్ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరెడ్డిపై 22,104 ఓట్ల మెజార్టీతో దానం నాగేందర్ విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో దానం నాగేందర్‌కు 67,165 ఓట్లు రాగా విజయారెడ్డికి 45,061 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి 37,931 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1188 ఓట్లు రావడం విశేషం. ఈ విజయంతో మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా దానం నాగేందర్ విజయం సాధించి రికార్డు సృష్టించారు. 2018లో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన దానం 2023 ఎన్నికల్లో అదే పార్టీ నుంచి మళ్ళీ పోటీ చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి గెలుపొందటం విశేషం. రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ, ఖైరతాబాద్‌లో మాత్రం ఆ గాలిని తట్టుకొని భారీ మెజార్టీతో గెలుపొందారు. సమైక్య రాష్ట్రంలో గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తొలిసారిగా ఏర్పడిన ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి, ఎమ్మెల్యేగా దానం గెలుపొంది రాష్ట్రంలో మంత్రిగా పని చేశారు. అంతకుముందు ఖైరతాబాద్ నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పోరేటర్లు, కార్యకర్తలతో కలిసి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు వనం సంగీత యాదవ్, వెల్దండ వెంకటేష్, ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్‌రావు, వనం శ్రీనివాస్ యాదవ్, నురుశెట్టి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ.. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దానం నాగేందర్ అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు యూసుఫ్‌గూడాలోని స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. డిఎన్ఆర్ఎస్ బిఆర్ఎస్ అంటు నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. యూసుఫ్‌గూడా స్టేడియం నుంచి మొదలైన ఈ ర్యాలీ జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ మీదుగా ఫిల్మ్‌నగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలీలో వందలాది కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలతో హోరెత్తించి నృత్యాలు చేశారు.

ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటా : ముఠాగోపాల్

చిక్కడపల్లి డిసెంబరు 3 ప్రభాతవార్త: ముషీరాబాద్ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్ వ్యాఖ్యానించారు. ఆదివారం గాంధీనగర్‌లో తనను కలిసిన స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక బిఆర్ఎస్ నేత ముఠానరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఠాగోపాల్ మాట్లాడారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తనను గెలిపించాయని, కెసిఆర్, కెటిఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జైయువసేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గాంధీనగర్ డివిజన్‌లో జై యువసేన అధినేత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానికంగా కార్యకర్తలు, నాయకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఠాగోపాల్‌కు మద్దతుగా పెద్దఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు 'ముఠాగోపాల్ నాయకత్వం వర్ధిల్లాలి','బిఆర్ఎస్ జిందాబాద్, కెసిఆర్ జిందాబాద్, కెటిఆర్ జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

బిజెపి వైఖరి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాలి

సైఫాబాద్, డిసెంబరు 3 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల మాల ప్రజా సంఘాల జెఎసి జాతీయ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మాలల పంతం బిజెపిని రాజకీయంగా అంతం అనే నినాదంతో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాలలు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసిందని జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజెపి నిలబెట్టిన 20 స్థానాల్లో ఎస్సీ అభ్యర్థులు ఓడిపోయారని, వారిలో మాదిగలు కూడా ఉన్నారని, మాదిగల ఓట్లు పార్టీలుగా చీలిపోయాయని, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం బిజెపికి కలిసి రాలేదన్నారు. కర్ణాటకలో కూడా బిజెపి వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి ఓడిపోయిందని, ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా మూల్యం చెల్లించుకోక తప్పదని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బొందపెడతామని ఆయన హెచ్చరించారు. వర్గీకరణ అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకు నిజమైన డిమాండ్ అని రెండు తెలుగు రాష్ట్రాల ఆవిర్భావంతోనే కాలం చెల్లిన ఆశాస్త్రీయమైన డిమాండ్ అని దళితులందరూ భావించాలని కోరారు. దళితులంతా కలిసి కట్టుగా రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం అసన్నమైందని జి.చెన్నయ్య పిలుపునిచ్చారు.

కుత్బుల్లాపూర్‌లో హ్యాట్రిక్ విజయం సాధించిన కెపి వివేకానంద

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తీవ్ర ఉత్కంఠ రేకెత్తించిన అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నుండి కెపి వివేకానంద హ్యాట్రిక్ విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయం సాధించడం ఒక ప్రత్యేక కాగా, తెలంగాణ రాష్ట్రానికే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా కెపి వివేకానంద మరొక రికార్డు సృష్టించారు. 85400 ఓట్ల మెజార్టీతో పాటు మొత్తం బిఆర్ఎస్‌కు 1087327 ఓట్లు సాధించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి పోల్ అయిన ఓట్లు 400308 ఓట్లు నమోదు కాగా, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి 100884 ఓట్లు రాగా భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసిన కూన శ్రీశైలంగౌడ్‌కు 101927 ఓట్లు నమోదయ్యాయి. దీనితో వివేకానంద హ్యాట్రిక్ సాధించడమే కాక, తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 85400 ఓట్ల మెజార్టీతో రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంపై ప్రత్యేక ప్రభావాన్ని చూపించాయని, ఈ ప్రభావమే అత్యధిక మెజార్టీకి కారణమని అన్నారు. పాలక పక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సేవకే ప్రాధాన్యతను ఇస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కెసిఆర్, కెటిఆర్‌లకు ఈ విజయం అంకితం చేస్తున్నానని అన్నారు. అనంతరం సూరారంలోని కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధులగుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్పోరేటర్లు కొలుకుల జగన్, రావుల శేషగిరిరావు, పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల సురేష్‌రెడ్డి, మహమ్మద్ రఫీలతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయంతో భోలక్‌పూర్‌లో సంబరాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మంత్రిగా, నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను చేసిన సేవలను, అభివృద్ధిని గుర్తించిన ఓటర్లు సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించారని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. సనత్‌నగర్ నియోజకర్గంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయం సాధించడంతో భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవాలను జరుపుకున్నారు. మూడు పర్యాయాలు క్రమం తప్పకుండా గెలుపొందిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హ్యాట్రిక్ సాధించారని సంబరాలు జరపుకున్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ, వారికి సేవకే అంకితమైన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఓటర్లు గుర్తించారని, అత్యధిక మెజారిటీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఇతర నేతలు పాల్గొన్నారు.

అంబర్‌పేట్ ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేష్ విజయం

24, 537 ఓట్ల మెజార్టీతో గెలుపు.. వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నిక



ఆర్వో అపర్ణ నుంచి సర్టిఫికేట్ అందుకుంటున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ తన సమీప అభ్యర్థి సి.కృష్ణ యాదవ్(బిజెపి)పై 12, 537 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. రెడ్డి కళాశాలలో ఈకౌంటింగ్ జరిగింది. 18 రౌండ్ల ఓట్ల లెక్కింపులో మూడు రౌండ్లను మినహాయిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతిరౌండ్‌లోనూ అధిపత్యం కొనసాగించారు. ఈనియోజకవర్గంలో 3,77,101 ఓట్లు ఉండగా వీరిలో పురుషులు 1,46,206, మహిళలు 1,36,883, ఇతరులు 11మంది ఉన్నారు. గత నెల 30న జరిగిన ఓటింగ్‌లో 1,45,470 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈనియోజకవర్గంలో 1013 పోస్టల్ ఓట్లు ఉన్నాయి. వీటిలో బిజెపి అభ్యర్థి సి.కృష్ణయాదవ్‌కు 370 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డికి 322 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్‌కు 279 ఓట్లు వచ్చాయి. ప్రతిరౌండ్‌లో నోటాకు ఓట్లు పడటం గమనార్హం. 18రౌండ్లలో నోటాకు 1308 ఓట్లు వచ్చాయి. ఈనియోజకవర్గం నుంచి 20 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉండగా మిగతా 13మంది వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారు. బిజెపి మినహా మిగతా పార్టీల అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

తె

అధికారపత్రాన్ని ఎన్నికల అధికారినుంచి అందుకుంటున్న ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌లో 'చేయి'దెబ్బకు బోల్తాకొట్టిన 'కారు'

హుస్నాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేయి దెబ్బకు కారు బోల్తా కొట్టింది. రెండు మాసాలుగా హోరెత్తించిన ప్రచారాల పుణ్యమాని హుస్నాబాద్ ఓటర్లు చేయిగుర్తుకు ఓటువేసి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పట్టంకట్టారు. సాధారణ ఎన్నికలు నవం బరు 29న ఎన్నికలు ముగియగా డిసెంబరు 3న ఆదివారం లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల కమి షన్ చేపట్టడంతో రౌండ్ రౌండ్‌కు చేయి గుర్తు దూసుకుపోయింది. ఏ రౌండ్‌లోనూ మెజారిటీ తగ్గకుండా తన అధిక్యాన్ని నిలుపుకుంటూ కాంగ్రెస్ వచ్చింది. మొత్తం 23రౌండ్లలో ఏ ఒక్క రౌండ్ లోనూ బిఆర్ఎస్ అధిక్యాన్ని నిలుపుకోలేక పోయింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 23వ రౌండ్ ముగిసాక మొత్తం 2లక్షల5వేల 15ఓట్లు పోల్‌కాగా ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 1లక్ష9వేలఓట్లు రాగా బిఆర్ ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్‌కు 81వేల 611 ఓట్లు వచ్చాయి. ఇందులో చివరకు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మెజారిటీ 19వేల3 వందల 44 ఓట్లు వచ్చాయి. దీంతో అధికారికంగా ప్రభాకర్ గౌడ్‌ను విజయం సాధించినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు.

సెంటిమెంట్‌కు చరమగీతం...అభవృద్ధికి ఆహ్వానం...పొన్నం ప్రభాకర్‌గౌడ్...

హుస్నాబాద్ నియోజకవర్గంలో అసమర్థ బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యానికి గురై అభివృద్ధి జరగలేదని అందుకే ఈ ప్రాంత ప్రజలు మార్పును కోరుకుంటూ తనకు పట్టం కట్టారని హుస్నాబాద్ నూతన శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ వ్యాఖ్యానించారు.ఆదివారం రోజున సిద్దిపేట ఇందూర్ కళాశాలలో జరిగిన ఎన్నికల లెక్కింపు కార్యక్రమం అనంతరం విజయం సాధించిన పొన్నం విలేఖరులతో మాట్లాడారు.హుస్నాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ సెంటిమెంట్ పేరుతో ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు వారికి అవకాశం కల్పించినప్పటికి అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయారన్నారు.హుస్నాబాద్‌లో జరిగిన విజయభేరి యాత్రకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీ మేరకు హుస్నాబాద్‌లో మెడికల్ కళాశాల మంజూరు చేయడంతో పాటు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని, పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ పనులను గౌరవెళ్లి ప్రాజెక్టు నిర్వాసితులతో కలసి మాట్లాడి ఒప్పించి త్వరలోనే ప్రాజెక్టును ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.తన విజయానికి సహకరించిన ప్రతీ ఓటరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇక రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను తీసుకువస్తామన్నారు.

పార్టీ సమావేశానికి తరలిన గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు...

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన నూతన ఎమ్మెల్యేలు వేములవాడ ఆదిశ్రీనివాస్,చొప్పదండి మేడిపల్లి సత్యం మానకొండూర్ కవ్వంపల్లి సత్యనారాయణలను పొన్నం ప్రభాకర్‌గౌడ్ పార్టీ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి ఆదివారం సాయంత్రం తీసుకెళ్లారు.

ప్రజాతీర్పును శిరసావహిస్తున్నా : వొడితెల సతీష్‌కుమార్



మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి,ప్రస్తుత ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఇంతకాలం తన వెన్నంటి ఉంటున్న పార్టీ శ్రేణులకు ధన్యవాదములు తెలుపుతూనే తన గెలుపుకోసం ఎంతో కష్టపడిన కార్యకర్తలకు ప్రజలకు,నాయకులకు,ప్రజాప్రతినిధులకు తారు రుణపడి ఉంటానని హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్ అన్నారు.ఈ మేరకు ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాతీర్పును శిరసావహిస్తూ గౌరవిస్తున్నానని వ్యాఖ్యానించారు.గత పదేళ్ళుగా తనను నియోజకవర్గప్రజలు తనను ఆదరించిన తీరుకు ముగ్ధుడనయ్యానన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో కెసిఆర్‌తో పాటు మంత్రుల సహకారంతో అభివృద్ధితో పాటు సంక్షేమపథకాలను ప్రజలకు అమలు చేయడంలో సణలీక్ళ తమైనట్లు తెలిపారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజాసమస్యల విషయంలో ముందుండి పోరాటంలో నిలుస్తామని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాలను చూస్తుంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని అంటూ ఇంతకాలం తనకు సహకరించిన అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు.

పొన్నంకు అభినందనలు...

శాసనసభ ఎన్నికలలో హుస్నాబాద్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించిన తన ప్రత్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు తన కృతజ్ఞతలు అంటూ అభినందించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇచ్చిన అన్ని వాగ్దానా లను రాబోయే ఐదేళ్ళలో తీర్చేందుకు కృషిచేయాలని ఆకాంక్షించారు.

మండలంలో కాంగ్రెస్ సంబరాలు

బెజ్జంకిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

బెజ్జంకి, డిసెంబర్ 3, ప్రభాతవార్త : అదివారం వెలుబడిన సార్వ త్రిక ఎన్నికల ఫలితాల్లో మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందడంతో అ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే మండల వ్యాప్తంగా అయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో అంబరాన్నంటిన బీఆర్ఎస్ సంబురాలు

మహేశ్వరం, డిసెంబర్ 03(ప్రభాతవార్త) : మహేశ్వరం నియోజక వర్గంలో ముచ్చటగా మూడోసారి స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి పి. సబితాఇంద్రారెడ్డి భారి మెజార్టీతో తమ సమీప అభ్యర్థి అందెల శ్రీరాములుపై 26660 మెజార్టీతో గెలుపొందారు. సబితాఇంద్రారెడ్డి అందరు ఊహించినట్లుగానే మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పరిధిలో భారీ మెజార్టీతో గెలుపొందడంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిదులు మధ్యాహ్నం నుంచే మండలాలు, పట్టణ కేంద్రాలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున్న టపాసులు కాల్చి ఆనం దోత్సవాలు నిర్వహించుకున్నారు. సబితాఇంద్రారెడ్డి కూడా మూ డోసారి గెలవడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులకు, ఆయా గ్రామాల వర్గాల ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. మూడోసారి మహేశ్వ రం నియోజకవర్గం నుండి గెలవడంతో మహేశ్వరం తుక్కుగూడ, కందుకూరు తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబ రాలు జరుపుకున్నారు.

నర్సాపూర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ఘనవిజయం

నర్సాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిపై 9167 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నర్సాపూర్ నియోజకవర్గం లో 2,23,593 ఓట్లు ఉండగా 1,96,992 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డికి 88,104 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి 78,957 ఓట్లు, బిజెపి అభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్‌కు 22,713 ఓట్లు పోల య్యాయి.కాగా మొదటి రౌండ్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి 4322 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి 3645 ఓట్లు రాగా బిఆర్ఎస్‌కు 677 ఓట్లు ఆధిక్యం కాగా 9వ రౌండ్ లో బిఆర్ ఎస్‌కు 3485 ఓట్లురాగా కాంగ్రెస్‌కు 3035 ఓట్లు వచ్చాయి. ఇందులోనూ బిఆర్ఎస్‌కు 453 ఓట్లు అధికంగా వచ్చాయి. 10 వరౌండ్‌లో బిఆర్ఎస్ కు 4246 ఓట్లు, కాంగ్రెస్‌కు 3872 ఓట్లు, 11 రౌండ్ లో బిఆర్ఎస్‌కు 4498 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 3910 ఓట్లు, 12 రౌండ్ లోబిఆర్ఎస్‌కు 4010 ఓట్లురాగా కాంగ్రెస్ కు 3793 ఓట్లు, 13వ రౌండ్ లో బిఆర్ఎస్ కు 3949 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 3793 ఓట్లు, 15వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 4708 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 4171 ఓట్లు, 16వ రౌండ్ లో బిఆర్ఎస్ కు 4149 ఓట్లు రాగా కాంగ్రెస్ కు 2787 ఓట్లు, 17వ రౌండ్‌లో బిఆర్ఎస్‌కు 4185 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2802 ఓట్లు, 18వ రౌండ్ లో బిఆర్ఎస్ కు 4227 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 3055 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా 19వ రౌండ్ నుండి బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఆధిక్యం ప్రదర్శించారు. 19వ రౌండ్ నుండి ప్రతి రౌండ్‌లో తన అధిక్యం ప్రదర్శిస్తు చివరి 22 రౌండ్‌లో 9,167 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హవా ఉన్న నర్సా పూర్ నియోజకవర్గంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం అభ్యర్థి సునీతారెడ్డి కే దక్కింది. ఎన్నికల ప్రచారంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొనడం సునీతారెడ్డి ఘన విజయం సాధించినట్లు నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా బిఆర్ఎస్ పార్టీ తరపున నర్సాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రస్తుతం నూతనంగా ఎమ్మెల్యే గా విజయం సాధించిన సునీతారెడ్డి పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో తన విజయానికి సహకరించిన నాయకులకు,కార్యకర్తల వెన్నంటి ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు.

రిటర్నింగ్ అధికారుల నుంచి గెలుపు పత్రాన్ని అందుకుంటున్న సునీతా లక్ష్మారెడ్డి

విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

నర్సాపూర్‌లో బిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

నర్సాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతా లక్షారెడ్డి విజయం సాధించడంపట్ల హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం సాయంత్రం నర్సాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.నూతన ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఓపెన్ టాప్ జీప్ పై ఎక్కి ంచి టపాకాయలు కాల్చుతూ బ్యాండ్ మేళాలతో బాజ భజంత్రీల మధ్యన నర్సాపూర్‌లోని అంబెద్కర్ చౌరస్తా నుండి పట్టణంలోని ప్రదాన వీధుల గుండా సాగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుఅశోక్‌గౌడ్, జడ్‌పిటిసీ బాబ్యనాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్,నాయకులు సింగాయిపల్లి గోపి, పంబళ్ళ బిక్షపతి, నాగరాజుగౌడ్, సత్యంగౌడ్,సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నహి మొద్దీన్, గోవర్ధన్‌రెడ్డి, షేక్ హుస్సేన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు చైతన్యవంతులు.. ప్రలోభాలను తిప్పికొట్టారు

బంట్వారం,డిసెంబర్ 1 (ప్రభాతవార్త) : బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు డబ్బులు, మద్యం ఎరావేసి ఎలాగైన ఎన్నికల్లో గెలవాలని ఎన్నో కుతంత్రాలు పన్నిన ఫలించలేదని, మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు పోచారం వెంకటేశం, సీనియర్ నాయకులు చింతకింది మొగులయ్యలు వాపోయారు. ఆదివారం వెలువడిన ఎన్నికల పలితా ల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ భారి మేజారిటీతో గెలుపొందడంతో వారు పైవిదంగా స్పదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత పదేళ్ళు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తు, నిరంకుశంగా పరిపాలనను కొనసాగించారని మండిపడ్డారు. వారి మోసాలతో విసిగెత్తిన ప్రజలు ఎలాగైన బుద్ధి చెప్పాలని, వారిని గద్దె దించితే గాని తమ బ్రతుకులు బాగుపడవని భావించారు. అయిన బీఆర్ఎస్ మాత్రం మరోమారు అధికారం దక్కించుకోవాలని ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. ఎన్నికల్లో డబ్బులు, మ ద్యం, పంచడంలాంటివి చేసిన ప్రజలు వాటిని తిప్పి కొట్టారన్నారు. ఇవే కాక తమ నాయకులను, కార్యర్తలను డబ్బులతో కొనేందుకు ప్రయత్నించారన్నారు. ఒక ఎంపీగా ఉన్నటువంటి వారు ఇలాంటివా టిని చేయడం తన స్థాయికి కాదని ఘాటుగా విమర్శించారు.

కారుకు జై కొట్టిన చేవెళ్ల ప్రజలు

మొయినాబాద్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: అత్యంత ఉత్కంఠ మధ్య చేవెళ్ల గడ్డపై మరోసారి కాలె యాదయ్య విజయం సాధించి హ్యాట్రిక్ సాధించారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు కారుకే జై కొట్టారు. దీంతో ఆయన మూడోసారి కారు గుర్తుపై గెలిచారు. యాదయ్య తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీమ్ భరత్‌పై కేవలం 262 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి బయటపడ్డారు. ఎన్నికల ఫలితాల లెక్కింపు సమయంలో ప్రతి రౌండ్‌లోనూ చేవెళ్ల నియోజకవర్గం లెక్కింపు అత్యంత ఉత్కంఠను కలిగించింది. ఒక రౌండ్‌లో మెజార్టీ తగ్గి మరో రౌండ్‌లో పెరగడంతో బిఆర్ఎస్‌లో టెన్షన్ కొనసాగింది. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సాహాలతో మునిగి తేలుతున్నారు. నియోజకవర్గంలో చేపట్టి న అభివృద్ధి సంక్షేమ పథకాలే యాదయ్యను మూడోసారి గెలిపించా యని అన్నారు. దీంతో బాణా సంచా కాల్చి తమ సంతోషాన్ని, ఆనందాన్ని కార్యకర్తలు, నాయకులు వ్యక్తం చేశారు.



మంత్రి హరీష్‌రావును కలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌పై విజయం సాధించిన బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలుసుకున్నారు. తనకు రెండవ మారు టికెట్ ఇప్పించి విజయానికి సహకారం అందచేసిన మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాణిక్‌రావు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలుపుకున్నారు.ఎమ్మెల్యేగా రెండవ మారు విజయం సాధించిన మాణిక్‌రావుకు మంత్రి హరీష్‌రావు అభినందనలు తెలిపారు. అక్కడి నుంచి ఎంపి బిబి పాటిల్‌ను ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ నాయకులతో కలిసి కలుసుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయకులు గుండప్ప, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మిశ్రమ ఫలితాలు

బీఆర్ఎస్ 4, కాంగ్రెస్ 4 కైవసం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 03 (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లాలో ఉత్కంఠ భరితంగా కొనసాగిన శాసభ ఎన్నికల ఫలితాలు ఉదయం 8 గం టల నుంచి మధ్యాహ్నం వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య నువ్వా నేనా అన్న ట్లు కొనసాగిన ఎన్నికల ఫలితాలు సాయంత్రంలోపు ఇరుపార్టీలకు కూడా పెద్దగా అను కూలంగా లీడ్ రాకున్న మిశ్రమ ఫలితాలు వెలుబడ్డాయి. రంగారెడ్డి జిల్లాలో ఉన్న 8 శాసన సభ నియోజకవర్గాల్లో 4 కాంగ్రెస్, 4 బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థులు మల్‌రెడ్డి రంగారెడ్డి(ఇబ్రహింపట్నం) బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై గెలుపొందారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్‌పై గెలుపొం దారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి బీజేపీ అభ్యర్థి ఆచారీపై గెలుపొందారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్య ర్థి పి. సబితాఇంద్రారెడ్డి తన సమీప బీజేపీ ప్రత్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌పై గెలుపొందారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ సమీప కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌పై గెలుపొందారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య 268 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్‌పై గెలుపొందారు. శేరిలింగంపల్లి నుండి బీఆర్ఎస్ అభ్యర్థి అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌పై స్వల్ప మెజార్టీతో గెలుపొందారు.

జిల్లాలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 03(ప్రభాతవార్త) : రాష్రంలో కాంగ్రెస్ పార్టీ అందరు ఊహిం చినట్లుగానే ఎగ్జిట్ పోల్స్ సర్వేలకు అనుకూలంగా అత్యది. కంగా స్థానాలు రావడంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావ డం ఖాయమని తేలడంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక్కసారిగా ఆనందోత్స వాలు వ్యక్తమవుతున్నాయి.

సిద్దిపేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నన దృశ్యం

సిద్దిపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాల

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా అదివారం వెలుబడిన ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పట్టణంతో పాటు చిన్నకోదూరు, రామంచ తదితర గ్రామాల్లో అ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. సిద్దిపేట పట్టణంలో అ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అలాగే చిన్నకోదూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే రామంచ గ్రామంలో పార్టీశ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అయా కార్యక్రమాలల్లో పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, గంప మహేందర్‌రావు, బొమ్మల యాదగిరి, దేవులపల్లి యాదగిరి, గయాజొద్దీన్, కలీం, ఫయాజ్ పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటారు

బీఆర్ఎస్ నేత ముత్యం ప్రవీణ్‌కుమార్‌గుప్త, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్

సునీతాలక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

కొల్చారం, డిసెంబర్ 3 ప్రభాతవార్త: బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునితా లక్ష్మారెడ్డిని ప్రజలు ఆదరించి, అభిమానించి అక్కున చేర్చుకొని, ఆశీర్వదించి భారీ మోజారిటీతో గెలిపించారు. అన్ని రంగాల్లో మండలాన్ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటారని బీఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల సీనియర్ నేత ముత్యం ప్రవీణ్‌కుమార్‌గుప్త, ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణాగౌడ్‌లు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాకిటి సునితా లక్ష్మారెడ్డి గెలుపొందడంతో మండల కేంద్రమైన కొల్చారంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నేతల విజయోత్స వ సంబరాలు అంబరాన్నంటాయి. పెద్ద ఎత్తున టపాకాయాలు కాల్చి మిఠాయిలు ఒకరికొకరు తినిపించుకుని సంబ రాలు చేసుకున్నారు. మెదక్‌లోని కౌంటింగ్ కేంద్రం నుండి భారీ కాన్వాయ్‌తో వాకిటి సునితా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు కొల్చారంకు వచ్చారు. వారికి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికి ఘనంగా బొక్కేలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముత్యం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ అరుణ కృష్ణా గౌడ్‌లు మాట్లాడుతూ వాకిటి సునితా లక్ష్మారెడ్డి గెలుపు కోసం రాత్రి, పగలు తేడా లేకుండా అహో రాత్రులు కష్టపడి పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సునితా లక్ష్మారెడ్డి కొల్చారం మండల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్‌నేతలు సింగాయిపల్లి గోపి, నాగురి మనోమర్, పండ్ర వెంకటేశం, మహమ్మద్, మస్జీద్ ఇమామ్ ఇసాక్, మొల్ల మున్ను, ఖదీర్, గ్యాస్ కృష్ణ, అంజనిపుత్ర, ఆశన్నగారి కిష్టయ్య, నింగోల్ల చెన్నయ్య, చౌరిగారి శ్రీనివాస్, చక్రధర్‌గౌడ్, బబ్లూ, రామాగౌడ్, సాతెల్లి శేఖులు, కృష్ణాగౌడ్, మత్యుం ప్రవీణ్, సార దుర్గయ్య, బండి శ్రీనివాస్ నాయక్, పక్కిరి సత్యనారాయణ, మంగలి సిద్ధు, మ్యాదరి సత్యనారాయణ, సోయల్, వెంకన్నగారి ఆనందం, వెంకన్నగారి నీలయ్య, గడ్డం శాఖయ్య, పోతగల్ల అశోక్, ఎర్రోళ్ల అశోక్, ముత్యం అనిల్‌కుమార్, రాజిగారి కిష్టయ్య, శివయ్య, చౌరిగారి ఆంజనేయులు, సాకలి శ్రీనివాస్, నింగోళ్ల సత్యనా రాయణ, పాండ్ర శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో ఇద్దరు ఎమ్మెల్యేల పాలనకు విముక్తి కలిగింది

-కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్

మాట్లాడుతున్న సురేందర్‌గౌడ్

మెదక్ రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: మెదక్ నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేల పాలనకు నేటితో విముక్తి కలిగిందని, ఒక నియోజక వర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్యే పద్మ, భర్త దేవేందర్‌రెడ్డిలు గత పదేళ్లుగా నియోజకవర్గంలో అరాచక, నియంతృత్వ పాలనతో అహంకారంతో మెదక్ అభివృద్ధిని 50 ఏళ్లు వెనక్కు నెట్టేసారని కాంగ్రెస్ నాయకులు సురేందర్‌గౌడ్ అన్నారు. శాసన సభ ఎన్నికల్లో 10,157 ఓట్లు మెజారిటీతో సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మపై కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ సాధించిన విజయం చాలా గొప్పదని ఆయన అన్నారు. డబ్బు, అధికారం ఏమి పనిచేయలేదని, భారాస అభ్యర్థి పద్మ అనుచరులు మైనంపల్లి రోహిత్‌పై చేసిన అసత్య తప్పుడు ఆరోపణలు ప్రజల నమ్మలేదని, తిప్పి కొట్టారని, రోహిత్‌ను ఉద్దేశిస్తూ పిల్లవాడని, అమూల్ బేబి అని, ఆలోచన శక్తి లేదని అంటూ రకరకాలుగా తప్పుడు ఆరోపణలు చేశారని, ఇప్పటి నుండి అధికారులు కానీ, ప్రజలు కానీ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుని నియోజకవర్గం సాఫీగా సాగుత

క్లాక్‌టవర్ వద్ద సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

అందోలులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

జోగిపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త: అందోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయటంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇక్కడినుంచి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా భారీ మెజార్టీతో విజయం సాధించటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో జోగినాథ చౌరస్తాలో, క్లాక్‌టవర్ వద్ద భారీగా టపాసులు కాల్చి, జై సిడిఆర్, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. జోగిపేట మన్సిపాలిటీలో ఈ సందర్భంగా వ్యాపారస్తులకు స్వీట్లు పంచటంతోపాటు పలు వార్డులలో కూడా కాంగ్రెస్ కౌన్సిలర్లు స్వీట్లు పంచిపెట్టారు. 13వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ రంగసురేష్ గుప్త ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్ద పెద్దఎత్తున టపాసులు కాల్చటంతోపాటు వార్డులో యువకులతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఇందులో వెల్ఫేర్ కమిటి అధ్యక్షులు రంగ హరితోపాటు కాంగ్రెస్ నాయకులు సోమేష్, పట్నం మురళి, అల్లె యాదగిరి పాల్గొన్నారు.

ఝరాసంగంలో బిఆర్ఎస్ సంబరాలు

ఝరాసంగంలో సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

ఝరాసంగం, డిసెంబరు 3, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌రావుపై విజయం సాధించడంతో ఝరాసంగంలో బిఆర్ఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయం ముందు నాయకులు మిఠాయిలు పంచుకుంటూ, పటాకులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, నాయకులు రాజ్‌కుమార్, శివశంకర్ పాటిల్, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంగ్టిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

కంగ్టిలో విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

కంగ్టి, డిసెంబరు 3, ప్రభాతవార్త: నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మహా రెడ్డి భూపాల్‌రెడ్డిపై 5766 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల కంగ్టితోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం నాయకులు సంబరాలు చేసుకున్నారు. పటాసులు కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కంగ్టిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి సుభాష్‌చంద్రబోస్ కూడలి వరకు నాయకులు పార్టీకి, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కంగ్టి గ్రామ పార్టీ అధ్యక్షులు చందర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మనూర్ మండలంలో...

మనూర్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మనూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేగా పట్లోళ్ల సంజీవరెడ్డి విజయం సాధించడం పట్ల విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై 5766 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచుకుంటూ టపాసులు కాలస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, ఎంపిటిసి సభ్యులు తుల్జమ్మ, సిద్దారెడ్డి, మాజీ సర్పంచులు సాయిలు, అంజమ్మ, సంజీవులు, మోహన్‌రెడ్డి, భీరాదార్ దత్తు, అశోక్, రాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరు మండలంలో...

విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

చౌటకూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త: అందోల్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఉపముఖ్యమంత్రి సి.దామోదర్ రాజనర్సింహా బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌పై విజయం సాధించడంతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు మెజార్టీ సీట్లు రావడంతో ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పుల్కల్, చౌటకూరు మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంచుకుంటూ, పటాసులు కాలుస్తూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్‌కు, దామోదర్ రాజనర్సింహాకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఉత్సవాలు చేసుకున్నారు.

పాపన్నపేటలో...

పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిపై విజయం సాధించడంతో పాపన్నపేటతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు కాలుస్తూ కాంగ్రెస్‌కు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంరాలు చేసుకున్నారు. మండలంలో 41,429 మంది ఓటర్లు ఉండగా డిసెంబరు 30న జరిగిన ఎన్నికల్లో 34,869 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావుకు 18,235 ఓట్లు పోలవగా బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి 14,847 ఓట్లు రావడంతో మైనంపల్లి రోహిత్‌రావుకు మెజార్టీ ఓట్లు దక్కాయి. మల్లంపేటలో బిఆర్ఎస్‌కు 1108 ఓట్లు, కొంపల్లిలో 229 ఓట్ల మెజార్టీ వచ్చింది.

నారాయణఖేడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

నారాయణఖేడ్, మనూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

నారాయణఖేడ్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, సమిష్టిగా కృషి చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన పి.సంజీవరెడ్డి అన్నారు. గీతం యూనివర్సిటీలో కౌంటింగ్ ముగిసిన తర్వాత డాక్టరు సంజీవరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్ కృషి వల్లే విజయం సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీగెలుపునకు కృషిచేసిన కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానన్నారు.ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని గీతం యూనివర్సిటీ రుద్రారంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా నారా యణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన 17 రౌం డ్లను అధికారులు ఏర్పాటుచేశారు.మొత్తం 17 రౌండ్లు పూర్తికాగా ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సంజీవ రెడ్డికి 90,281 ఓట్లు రాగా

మాట్లాడుతున్న డాక్టరు పి.సంజీవరెడ్డి

సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డికి 84,515 ఓట్లు వచ్చాయి. కాగా భూపాల్‌రెడ్డిపై కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి 5,766 ఓట్లతో విజయం సాధించారు. కొన్నిరౌండ్ల లో ఎం.భూపల్‌రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు.

సంబురాలు...

డాక్టరు పి.సంజీవరెడ్డి గెలుపొందడంతో నియోజక వర్గంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. నారాయణఖేడ్‌లో సంజీవరెడ్డి ఇంటి వద్ద కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై టపకాయలు కాల్చారు.

న్యాల్‌కల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

న్యాల్‌కల్‌లో ఇరు పార్టీల సంబరాలు

న్యాల్‌కల్, డిసెంబరు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు మెజార్టీ స్థానాలు సాధించడంతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌పై విజయం సాధించడంతో మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

చాట్లపల్లిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

జగదేవ్‌పూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి మెజార్టీ స్థానాలలో విజయం అందించినందుకు తెలంగాణ ప్రజలందరికీ పేరుపేరున ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్న తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్థన్‌రెడ్డి, న్యాలమడుగు మల్లారెడ్డి, బరిగె నర్సింలు, కానుగంటి రాజు, గడ్డం రాజు, గడ్డం రమేష్, చిలుముల శ్రీను, మల్లయ్య, బీరయ్య, భిక్షపతి, కిష్టయ్య, బరిగె కనకయ్య, బరిగె తిరుపతి పాల్గొన్నారు.

విజయోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

విజయోత్సవ సంబరాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి రెండవమారు శాసనసభ్యులుగా ఎన్నికైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావు విజయం సాధించారని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కౌంటింగ్‌హాల్ బయట ఆయనపై రంగులుచల్లుతూ సంబరాలు చేసుకున్నారు. తమ కృషికి ఫలితం దక్కిందని నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్ పేర్కొన్నారు. తన గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే మాణిక్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఓటమిని శిరసా వహిస్తా : డాక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త: జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు చేతిలో ఓడిన డాక్టర్ చంద్రశేఖర్ తన ఓటమిని అంగీకరిస్తూ ప్రజల తీర్పును శిరసా వహిస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఓడిన అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు 83వేల మందికి కైగా మద్దతు ప్రకటించారని, ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తనకు ఓట్లు వేసిన ఓటర్లకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

ప్రజా తీర్పు శిరోధార్యం: భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: గత నెల 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికల్లో కష్టపడిన బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మహిళ నాయకులకు, యువతకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం గీతం యూనివర్సిటీలో ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడతానని కార్యకర్తలు ఎవరు ఆధైర్యపడ్డవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రౌండ్‌లోనూ మైనంపల్లి రోహిత్‌దే ఆధిక్యత

మెదక్ రూరల్, డిసెంబర్3 ప్రభాతవార్త: శాసన సభ సాధారణ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ తన సమీప భారాస అభ్యర్థి పద్మపై ఘన విజయం సాధించారు. వైపీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ఉదయం 8 గంటలకే ప్రారంభమైన ఓట్ల లెక్కింపు 14 లెబుల్స్, 20 రౌండ్లలో జరిగిన లెక్కింపులో పోస్టల్ బ్యాలెట్‌ల నుండే మైనంపల్లి రోహిత్ మెజారిటీ కనిపించింది. పోస్టల్ బ్యాలెట్లలో రోహిత్‌కు 1,253 ఓట్లు రాగా, పద్మకు 334, భాజపా అభ్యర్థి విజయ్‌కు 305 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్లలో 919 ఓట్ల ఆధిక్యంతో విజయ పరంపర కొనసాగగా, మొదటి రౌండ్‌లో రోహిత్‌కు 5,136, పద్మకు 3,725, విజయ్‌కు 213, రెండవ రౌండ్‌లో రోహిత్‌కు 3,835, పద్మకు 3,268, విజయ్‌కు 406, మూడవ రౌండ్‌లో రోహిత్‌కు 5010, పద్మకు 3,732, విజయ్‌కు 433, నాలుగవ రౌండ్‌లో రోహిత్‌కు 4,082, పద్మకు 3,504, విజయ్‌కు 504, ఐదవ రౌండ్‌లో రోహిత్‌కు 4,203, పద్మకు 3,137, ఆరవ రౌండ్‌లో రోహిత్‌కు 4674, పద్మకు 4188, విజయ్‌కు 1313, ఏడవ రౌండ్‌లో రోహిత్‌కు స్వల్పంగా మెజారిటీ తగ్గగా రోహిత్‌కు 3493, పద్మకు 3863, విజయ్‌కు 1344, ఎనిమిదవ రౌండ్‌లో రోహిత్‌కు స్వల్పగా మోజారిటీ తగ్గగా రోహిత్‌కు 2917, పద్మకు 4279, విజయ్‌కు 998, తొమ్మిదవ రౌండ్‌లో రోహిత్‌కు 4196, పద్మకు 3998, విజయ్‌కు 554, పదవ రౌండ్‌లో రోహిత్‌కు 5280, పద్మకు 3678, విజయ్‌కు 1060, పదకొండవ రౌండ్‌లో రోహిత్‌కు 4618, పద్మకు 3466, విజయ్‌కు 1410, పన్నెండవ రౌండ్‌లో రోహిత్‌కు 4752, పద్మకు 4025, విజయ్‌కు 857, పదమూడవ రౌండ్‌లో రోహిత్‌కు 3890, పద్మకు 3874, విజయ్‌కు 359, పద్నాల్గవ రౌండ్‌లో రోహిత్‌కు 4948, పద్మకు 3778, విజయ్‌కు 341, పదిహేనవ రౌండ్‌లో రోహిత్‌కు 5212, పద్మకు 4101, విజయ్‌కు 481, పదహారవ రౌండ్‌లో రోహిత్‌కు 3925, పద్మకు 4920, విజయ్‌కు 646, పదిహేడవ రౌండ్‌లో రోహిత్‌కు 3494, పద్మకు 4457, విజయ్‌కు 815, పద్దెనిమిదివ రౌండ్‌లో రోహిత్‌కు 4203, పద్మకు 3634, విజయ్‌కు 431, పంతొమ్మిదవరౌండ్‌లో రోహిత్‌కు 4978, పద్మకు 4450, విజయ్‌కు 402, చివరి 20వ రౌండ్‌లో రోహిత్‌కు 2996, పద్మకు 2559, విజయ్‌కు 239 ఓట్లు వచ్చాయి. 20 రౌండ్లు ముగిసేటప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌కు 87126, భారాస అభ్యర్థి పద్మకు 76969, భాజపా అభ్యర్థి పంజా విజయ్‌కు 13657 ఓట్లు వచ్చాయి. 10157 ఓట్లు ఆధిక్యంతో పద్మపై మైనంపల్లి రోహిత్ విజయం సాధించారు.

ఎమ్మెల్యేగా గెలుపొందిన కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు

దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), డిసెంబర్ 3, ప్రభాతవార్త: దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కౌంటింగ్ నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం నుండి భారసా అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పోటిచేయగా ప్రత్యర్థులపై 53707 మెజార్టీతో గెలుపొందారు. గెలుపొందిన సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని అక్బర్‌పేటభూం పల్లి మండల భారసా అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు జీడిపల్లి కిషన్, జీడిపల్లి సురేష్, భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేగా గెలిచిన ప్రభాకర్ రెడ్డిని కలసిన భారసా నాయకులు

గజగట్లపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

రోహిత్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

చిన్నశంకరంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త: మెదక్ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్‌రావు గెలుపుతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ సంబరాలను జరుపుకున్నారు. చిన్నశంకరంపేటలో సర్పంచి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావును ఎమ్మెల్యేగా గెలి పించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. బై బై పద్మా అంటూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలను జరుపుకున్నారు.

దామోదర్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

బొడ్మట్‌పల్లిలో సంబురాలు జరుపుకుంటున్న దృశ్యం

టేక్మాల్, డిసెంబరు 3, ప్రభాతవార్త: అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహా గెలుపు పట్ల టేక్మాల్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుతున్నారు. పదేళ్లుగా అధికారం కోసంనఎదురు చూసిన కాంగ్రెస్‌కు ప్రజలు మళ్లీ ఆవకాశం కల్పించడం పట్ల కార్యకర్తల్లోననూతనోత్తేజంతో గ్రామ గ్రామనా టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఇందులో మండల అధ్యక్షులు రమేష్, మండల నాయకులు మాన్ కిషన్, సత్యనారాయణ, కిశోర్, మజర్, సాగర్, అనిల్,, శంకరప్ప, వినోద్, మహేష్‌రెడ్డి, గోపాల్. భూషన్, శంకర్‌లతో పాటు తదితరులున్నారు.

అల్లాదుర్గంలో...

అల్లాదుర్గంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

అల్లాదుర్గం, డిసెంబరు 3, ప్రభాతవార్త: అందోల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సి దామోదర్ రాజనర్సింహా బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌పై 28,466 ఓట్ల మెజార్టీలో విజయం సాధించడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు మెజార్టీ సీట్లు రావడంతో అల్లాదుర్గంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ జండాలను చేత బూని మిఠాయిలు తినిపించుకుంటూ, పటాకులుకాలుస్తూ బ్యాండ్ మేళాలు, డీజెల చప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి.సుభాష్‌రావు దేశ్‌పాండే,బలరాం గోండ్ల, సాయిలు, సదానందం, శ్రీశైలం, కర్రెల బేతయ్య, సురేష్, బాలకిషన్ పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో...

సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

మెదక్ అర్బన్, డిసెంబర్ 3 ప్రభాతవార్త: బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డిపై 10,157 ఓట్లు మెజారిటీతో మైనంపల్లి రోహిత్‌రావు ఘన విజయం సాధించారు. మెదక్ నియోజకవర్గంలో ఓట్లు లెక్కింపుకు గాను 14 టేబుల్స్, 20 రౌండ్లలో లెక్కించగా నియోజకవర్గంలో 2,16,240 ఓట్లు ఉండగా 1 లక్ష 84 వేల 920 ఓట్లు పోలయ్యాయి. ఆదివారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు 20 రౌండ్లు పూర్తికాగా రెండు గంటల వరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. బీఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు 10,157 మోజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచుకొని బాణసంచాలు కాల్చారు. మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ శ్రేణులు డీజే సౌండ్ పెట్టుకొని నృత్యాలు చేసుకుంటూ మిఠాయిలు పంచుకుంటూ బాణాసంచాలు పేల్చారు. రిటర్నింగ్ అధికారి నుండి అరుణార్తి వెంకటరమణ మైనంపల్లి రోహిత్ తరపున గెలుపు పత్రాన్ని తీసుకున్నారు.

సునీతారెడ్డి గెలుపుతో నాయకుల సంబురాలు

నర్సాపూర్, డిసెంబర్ 3.ప్రభాతవార్త : నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి విజయం సాధించడం పట్ల నర్సాపూర్ బిఆర్ఎస్ నాయకుల్లో కార్యకర్తల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. దీంతో నర్సాపూర్‌లోని ఆమె క్యాంపు కార్యాలయలం వద్ద నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపకున్నారు.ఉల్లాసంగా, ఉత్సాహంగా బాణాసంచాలు కాల్చి టపాకాయలు పేల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ మేరకు నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ అధ్వర్యంలో నారాయణపూర్ గ్రామం నుండి బ్యాండ్ మేళాలతో, డప్పుచప్పుళ్ళతో జై సునీతారెడ్డి, జై బిఆర్ఎస్ అంటు నినాదాలు చేస్తు బారీ ర్యాలీగా బయిలు దేరి నర్సాపూర్ లోని ఎమ్మెల్యే సునీతారెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద కు చేరింది ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నయా జోష్‌తో నృత్యాలు, డాన్స్‌లు చేస్తు తమ సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు స్వీట్లు పంచి పెట్టారు. అంతేగాక నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ అధ్వర్యంలో తిరిగి నారాయణపూర్ గ్రామానికి ర్యాలీగా వెళ్లడం జరిగింది, అక్కడ సర్పంచ్ అధ్వర్యంలో నారాయణపూర్‌లోని దర్గా వద్ద సర్పంచ్ మహ్మద్ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపునకు కృషి చేసిన పట్టణ ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంబురాలను జరుపకుంటున్న బిఆర్ఎస్‌నాయకులు కార్యకర్తలు

అధికార పార్టీ కొంప ముంచిన అసమ్మతి

ముందే చెప్పిన 'వార్త కథనం'

టేక్మాల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:

నవంబరు 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సిడిఆర్‌కు టేక్మాల్ మండలం నుండి 4,500 అధిక్యం ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థిదామోదర్ రాజనర్సింహను గెలిపించుకున్నారు. ఆగస్టు 3వతేదీన వార్త దిన ప్రతికలో టేక్మాల్ మండలంలో పుంజుకుంటున్న కాంగ్రేస్' అధికార పార్టీ అసమ్మతి నాయకుల చూపు దామోదరుడి వైపు..! శీర్షికతో ప్రచురించిన విషయం తెల్సిందే కాంగ్రెస్ బలపడుతుందని ముందే చెప్పిన వార్తకథనంతో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత జోరు పెంచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక నినాధంతోభారీ మేజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు టేక్మాల్ మండలంలో అధిక మెజార్టీని కట్టబెట్టిన విషయం తెల్సిందే. అప్పట్లో కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడి అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెల్సిందే. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న టేక్మాల్ మండలాన్ని ఎలాగైనా తిరిగి పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు దృష్టి సాధించి పట్టుదలతో సిడిఆర్ ముందడుగు వేశారు. పల్లెపల్లెకు కాంగ్రెస్